# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | AUGUST 2023 | NO. 09


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**

కీర్తనలు 103 : 8-17

8. యెహోవా దయాదాక్షిణ్య పూర్ణుడు దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగలవాడు.
9. ఆయన ఎల్లప్పుడు వ్యాజ్యెమాడువాడు కాడు ఆయన నిత్యము కోపించువాడు కాడు.
10. మన పాపములనుబట్టి మనకు ప్రతికారము చేయులేదు మన దోషములనుబట్టి మనకు ప్రతిఫలమియ్యలేదు.
11. భూమికంటె ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో ఆయనయందు భయభక్తులు గలవారియెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది.
12. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూర పరచియున్నాడు.
13. తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తన యందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును.
14. మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసేయున్నది మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసికొనుచున్నాడు.
15. నరుని ఆయువు గడ్డివలె నున్నది అడవి పువ్వు పూయునట్లు వాడు పూయును.
16. దానిమీద గాలి వీచగా అది లేకపోవును ఆ మీదట దాని చోటు దాని నెరుగదు.
17. ఆయన నిబంధనను గైకొనుచు ఆయన కట్టడల ననుసరించి నడుచుకొను వారిమీద యెహోవా-యందు భయభక్తులు గలవారిమీద ఆయన కృప యుగయుగములు నిలుచును ఆయన నీతి వారికి పిల్లపిల్ల తరమున నిలుచును.

# ఆకోరు లోయ : నిరీక్షణ ద్వారము

**THE VALLEY OF ACHOR: A DOOR OF HOPE!**

పాస్టర్. ఏంజెలిన్ సెల్వకుమారి



యేసుక్రీస్తు నామములో శుభములు. 2023వ సంవత్సరమున గడచిన 7 నెలలు మనలను కాపాడిన దేవుని కృపను బట్టి ఆయనను స్తుతించుచున్నాను. కొంతమందికి ఇది ఇంతవరకు ఆశీర్వాదకరమైన సంవత్సరముగా ఉండినది, ఇతరులకు ఆ విధముగా ఉండకపోవచ్చును. కొంతమందికి, వారి జీవితములో ఈ సంవత్సరము అత్యంత దారుణమైనదిగా ఉండవచ్చును, ఇతరులకు, ఈ సంవత్సరము ఎంతో ఫలితమును ఇచ్చినదిగా ఉన్నది! ప్రతి పరిస్థితిలో దేవుడు దయాళుడు అని మనము జ్ఞాపకము ఉంచుకోవాలి మరియు ఆయన చేయునది ప్రతిది మంచిది! మేలుకలుగుటకై సమస్తము జరుగునట్లు ఆయన చేయును ( మంచిది, చెడ్డది మరియు అందవిహీనమైనది) మనము మన నిరీక్షణను, మన విశ్వాసమును మరియు మన నిశ్చయతను దేవునియందు ఉంచినట్లయితే, ఆయన సమయములో, ప్రతిది ఆశీర్వాదకరముగా మారుతుంది ఏలయనగా ఆయన నమ్మదగిన దేవుడు మరియు మంచి తండ్రి.

నేను యెహోషువా పుస్తకమును చదువుచున్నప్పుడు, ఆకోరు లోయనందు జరిగిన సంఘటనచేత ఎంతగానో బాధించబడ్డాను. చాలా బాధకరమైన మరియు హింసతో కూడుకొనిన కథ. ఆకానును మరియు అతని కుటుంబమంతటిని రాళ్లతో చావగొట్టి తరువాత అగ్నిచేత కాల్చివేశారు. కాబట్టి ఇశ్రాయేలీయులు ఈ స్థలమును ఆకోరు లోయ అని పిలిచారు (యెహోషువ 7 : 25,26).

...... తరువాయి భాగము 4వ పేజిలో



**ప్రతిధ్వనించు పిలుపు**

## క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !**

**5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!**

**ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు**

**ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.**

**తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.**

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

*from your dearly beloved brother...*



REACHING NATIONS



**యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక**

**- సంఖ్యాకాండము 6:24.**

## మా మిషన్ విధానము

**ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.**

CHIEF EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
ADMINISTRATION
Bro. N. Prakasam, M.A., General Manager
Dr. Rabinder Boaz, M.S.
Bro. K. Puratchivendan
EDITORIAL BOARD
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858
E.mail ID
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

## వల పిగిలిపోవుచున్నది! ఇది మీ సమయము!!

**THE NET BREAKS! THIS IS YOUR TIME!!**

అత్యంత ప్రియులైన దేవుని పిల్లలారా!

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామములో మేము మీకు ప్రేమ పూర్వక శుభములు తెలియజేయుచున్నాము.

ప్రపంచ దృష్టికోణమును కలిగి, ఏ విధముననైనను సరే యేసుక్రీస్తు సువార్తను ప్రపంచమంతట తీసుకొని వెళ్లాలి అని మేము కోరుకొనుచున్నాము. క్రింద ఉన్న మా పరిచర్యలు సరిహద్దులను దాటి ముందుకు వెళ్లుచున్నాయి.

1. ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రిక 16 భాషలలో ఉత్తరము మరియు ఈ-మెయిల్ ద్వారా.
2. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు (భాషలు- తమిళము, ఇంగ్లీషు మరియు హిందీ)
3. సంఘ పరిచర్యలు ( ప్రధాన మరియు శాఖ సంఘములు)
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( చేపాక్ మరియు సంతోషపురమ్- తమిళ్ మరియు వేలచేరి- హిందీ)
5. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల (ఆంగ్ల మీడియమ్)
6. ప్రతిధ్వనించు పిలుపు ముద్రణాయంత్రము
7. ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్, ఇందులో ప్రతిరోజు తమిళం, తెలుగు, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో ఉదయము 5 నుండి 5 నిమిషముల వర్తమానము అప్‌లోడ్ అవుతుంది. ఆదివారపు వర్తమానములు కూడ అప్‌లోడ్ చేయబడతాయి. ఇతర మీడియా పరిచర్యలు కూడ అప్‌లోడ్ అవుతాయి.



***Some of the Graduated Students along with Pastor Sam - 2023***

పైన తెలుపబడిన పరిచర్యలన్నిటికి దేవుడు తన కృపను అనుగ్రహించు-చున్నాడు. ఇది మీ ప్రార్థనలు, ప్రోత్సాహపరచు మాటలు మరియు సహకారము ద్వార స్థిరపరచబడినది. మేము ఈ పరిచర్యను నమ్మకత్వముతో మరియు నిజాయితీతో చేయుచుండగా, దయ్యము చమత్కారముతో కూడిన ఉపాయములలో మా మీద దాడి చేయుచున్నాడు వాటిని మేము బహిరంగముగా చెప్పలేము. మీరు మా కొరకు ప్రార్థన చేయుదురా?

మా నెహెమ్యా బైబిల్ కళాశాలల కార్యక్రమములు ఎంతో వేగముగా అభివృద్ధి చెందుచున్నాయి. ఉత్తరము ద్వారా ( బైబిల్ కోర్) మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులను ప్రారంభము చేయుటకు సహాయము చేసిన దేవుడు ప్రస్తుతము నూతన రెగ్యులర్ కోర్సులను ప్రారంభము చేయుటకు మాకు సహాయము చేశాడు ( సాయంకాల మరియు రెసిడెన్షియల్).

Our Ministries: ✪ ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ✪ BIBLECOR - Postal Courses (3 languages) ✪ Media Ministry ✪ Online Courses ✪ Theological Correspondence Courses (2 languages) ✪ Church Planting ✪ Nehemiah Bible Colleges ✪ Gospel Printing Press ✪ Great Commission Partners ✪ St. Paul's Matriculation School ✪ Crusades ✪ Community Development



*Nehemiah Bible College - Santhoshapuram – Special meeting*

ప్రత్యేక అతిథులు మరియు మా నెహెమ్యా బైబిల్ కళాశాలల వేదాంత పండితుల మీటింగ్ జూన్ 4వ తేదిన నిర్వహించబడినది. ఇది సంతోషపురములోని మా పరిచర్యల క్యాంపస్ నందు బైబిల్ కళాశాలను తిరిగి ప్రారంభించు క్రమములో జరిగినది.

మూడవ నెహెమ్యా బైబిల్ కళాశాలను ప్రార్థనాపూర్వకముగా ప్రారంభము చేయుటకు మేము నిర్ణయించుకొన్నాము మరియు దీనిని మేము సంతోషపురము క్యాంపస్ నందు సర్టిఫికెట్ ఇన్ థియాలజీ, డిప్లమో ఇన్ థియాలజీ మరియు బ్యాచ్‌లర్ ఇన్ థియాలజీ అనే కోర్సులతో ప్రారంభము చేశాము. కాబట్టి మేము ఆ పనియందు ఎంతో చురుకుగా పాలుపంపులు పొందుకొనుచున్నాము. దేవుని ప్రజలు వారి హృదయాలలో ఒక ప్రశ్నను ఈ విధముగా లేవనెత్తవచ్చును-పరిచర్యలో ఎన్నో ఇబ్బందులు మరియు సమస్యలు ఇప్పటికే ఉండగా నూతన పరిచర్యను ప్రారంభము చేయుట ఎందుకు? నూతన ప్రణాళికతో ముందుకు సాగుటకు దేవుడు మా హృదయములలో భారమును కలుగజేయుచున్నాడు అనునది నిజము కావున మేము ఏ పనిచేయకుండ ఉండలేము. ప్రతిది ప్రభువు చిత్త ప్రకారమే జరుగును.



మనము ఒకే ఒక జీవితమును కలిగియున్నాము అది కూడ అతి త్వరలో గతించిపోతుంది!! మన ప్రభువైన యేసుక్రీస్తు కొరకు సాధ్యమైన ప్రతి దానిని చేయాలి అనేదే నా హృదయపు కోరిక.

ఇప్పటికే మేము 200 కంటే ఎక్కువగా పూర్తి సమయము పనిచేయు పనివారు మరియు వాలంటీర్లు మా పరిచర్యలో ఉన్నారు. మేము పనివారి కొరతను మరియు ఆర్థిక ఇబ్బందిని కలిగియున్నప్పటికి, ఈ నూతన కళాశాల స్కీమ్‌ను క్రింద ఉన్న బైబిల్ వచనమును పట్టుకొని నిర్వహించుటకు ముందుకు వెళ్లుచున్నాము. ఆ వచనము ఏదగనా- వారు యథార్థపరులు కాక తమలో తాము అతిశయపడుదురు, అయితే నీతిమంతుడు విశ్వాసము మూలముగ బ్రదుకును (హబక్కూకు 2:4). నా యెదుట నీతిమంతుడైన-వాడు విశ్వాసమూలముగా జీవించును గాని అతడు వెనుకతీసిన యెడల అతని యందు నా ఆత్మకు సంతోషముండదు (హెబ్రీయులకు.... 10 : 38).



లూకా సువార్త 5వ అధ్యాయములో, విస్తారమైన చేపలు పట్టుటకు అనగా వారి సామర్థ్యమునకు మించి చేపలు పట్టుటకు ప్రభువు ఏ విధముగా శిష్యులను బలపరచాడో మనము చదువుదుము. వారు విస్తారమైన చేపలను పట్టారు కాబట్టి వారి వల దాదాపు పిగిలిపోవుచుండెను. వారికి వారు సహాయము చేసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు, వేరొక దోనెలోనున్న తమ పాలివారు వచ్చి తమకు సహాయము చేయవలెనని అడుగవలసి వచ్చెను.

వారు వేరొక దోనెలోనున్న తమ పాలివారు వచ్చి తమకు సహాయము చేయవలెనని వారికి సంజ్ఞలు చేసిరి, వారు వచ్చి రెండు దోనెలు మునుగునట్లు నింపిరి లూకా 5 : 7.

అదే విధముగా, ప్రభువు ప్రతిధ్వనించు పిలువు పరచర్యలన్నిటిని ఆశీర్వదించాడు, లెక్కలేనన్ని అద్భుతములను చేస్తు మరియు విస్తారమైన సంఖ్యలో ప్రతిఫలముగా చెల్లించు మూల్యముగా ఆత్మలను ఇచ్చి సమృద్ధిగా ఆశీర్వదించాడు.

మా పరిచర్యలను వచ్చి చూడుమని చదువరులైన మీకు కూడ మేము సంజ్ఞలు చేయుచున్నాము! మా దేవుని పరిచారకులను వచ్చి చూడుము!! ప్రభువైన యేసుమీద మా విశ్వాసము ఏ విధముగా పనిచేయుచున్నదో మీరు గ్రహించగలరు.



క్రమముగా వచ్చు ఆర్థికపరమైన ఎటువంటి ఆదాయమును మేము కలిగియుండ-నప్పటికి, ప్రభువు తన ప్రజలను ప్రతిదినము కాపాడు-చున్నాడు, ఏలయనగా వారు ఆయనయందు విశ్వాసముంచియున్నారు. ఆయన నమ్మదగిన-వాడు. మిమ్మును పిలుచువాడు నమ్మకమైన-వాడు గనుక ఆలాగు చేయును 1 థెస్సలోనిక... 5 : 24.

ఆత్మల కారణముచేత మా వలలు పగిలిపోవుచున్నాయి. ఎటువంటి ప్రకటనలు చేయనప్పటికి అనేకమైన పరిచర్యలు! అపరిమితమైన సంఖ్యలో దేవుని సేవకులు!! వేము పాలన చేయుటకు ఇబ్బందిని ఎదుర్కొనుచున్నాము!!! ఏదో ఒక విధముగా మాకు సహాయము చేయుటకు ముందుకు రమ్ము. అత్మల కారణము చేత వలలు పిగిలిపోవుచున్న కారణముచేత సహాయము చేయుటకు మీ చేతులను చాపుము. ఆగష్టు 10వ తేదిన ప్రతిధ్వనించు పిలువు పరిచర్యలు 55వ సంవత్సరములోనికి ప్రవేశించబోవుచున్నాయి. ఆయన నిత్యమైన కృప ఇప్పటివరకు మా పరిచర్యలను నిర్వహించుచున్నది. మా సమస్యలు మరియు ఇబ్బందులు త్వరలో మార్పు చెందునట్లు దయచేసి ప్రార్థించుము. దయచేసి సహకరించుము.

మీరు చేయగలిగినది చేయుము! దేవుడు మిమ్ములను ప్రేరేపించినకొలది చేయుము!!

దేవుని కృప మీకు తోడుగా ఉండునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్

(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము

ఆకోరు లోయ, దీని అర్థము ఇబ్బంది లేక బాధ అయితే ఇది ఏ విధముగా నిరీక్షణ ద్వారముగా మారినది. బాధ, ఇబ్బంది, ఓటమి, శాపము, మరణము, నాశనము మరియు నిరూత్సాహముగా ఎరుగబడిన స్థలము- ఏ విధముగా ఇది నిరీక్షణ స్థలముగా, నూతన జీవము మరియు నూతన ప్రారంభముగా మారిపోయినది? మీలో ఎంతమంది దీనిని చదువుచున్నారో నేను ఎరుగను, అయితే నేను ప్రస్తుతము ఆకోరు లోయలో ఉన్నాను, ఎక్కడైతే ప్రతిది చనిపోయి మరియు నాశనమై మరియు నా కొరకు ఏదియు పనిచేయడము లేదు. నేను విడిచిపెట్టే అంచున ఉన్నాను. విజయము సాధించుటకు పట్టుదలతో ముందుకు వెళ్లిన ప్రయోజనము ఏమియు లేదు నేను ప్రయత్నించాను. అయితే విచారము! ముందుకు వెళ్లుటకు మార్గమే లేదు. మీ కొరకు నేను సువర్తమానమును కలిగియున్నాను. ఓటమికి మరియు నాశనమునకు గుర్తుగా ఉన్న అదే లోయ నిరీక్షణ ద్వారముగా మారినది, మరియు అదే దేవుడు మీ జీవితమును ఎంతో అందముగా, రంగులతోకూడినదిగా మరియు అర్థవంతమైనదిగా మార్చును అని నేను ప్రార్థన చేయుదును. ఏలయనగా ఆయన దేవుడు మరియు శూన్యములో నుండి ఆయన గొప్ప కార్యములను చేయగలడు.

ఆకోరు లోయ యొక్క ప్రాధాన్యతను మొదట మనము చూద్దాము. దానికిగాను మనము ముందు జరిగిన యుద్ధమును అర్థము చేసుకొనవలసిన వారమై యున్నాము. నూతన నాయకుడైన యెహోషువా క్రింద యెరికో యుద్ధము అతనికి మరియు ఇశ్రాయేలీయులకు ప్రాముఖ్యమైన విజయముగా ఉండెను. వారి గ్రహింపునకు మించి, వారు దేవుని యొక్క అసాధారణమైన శక్తిని అనుభవించుటకు సామర్థ్యులైరి. విజయము మానవ బలమునకు మించినది. దేవుడు ఏ విధముగా వారి కొరకు యుద్ధము చేశాడో వారు చూశారు. ఒకసారి వారు గొప్ప విజయమును అనుభవించిన తరువాత, వారు మనవలె ఆత్మ సంతృప్తి పొందారు. మనము దేవుని ఆశీర్వాదము పొందినప్పుడు, మనము ఆదరించబడి, ఆశీర్వాదమునకు మూలమైన దేవుడిని మరచిపోతాము మరియు ఆశీర్వాదము-నందు ఆనందిస్తాము. అదే ఆశీర్వాదము మనకు ఉరిగా మారుతుందని గ్రహించము. మన ఆశీర్వాదము మనకు ఉరిగా మారక ఉండును గాక! యెరికో యొక్క గొప్ప విజయము తరువాత దేవుని ప్రజలు హాయి అనే పట్టణమునకు వ్యతిరేకముగా యుద్ధమును ఎదుర్కొన్నారు, ఇది చాలా చిన్న పట్టణము. శక్తివంతమైన యెరికోకు వ్యతిరేకముగా వారు అప్పుడే విజయమును సాధించారు, కాబట్టి చాలా చిన్నదైన మరియు ప్రాముఖ్యము-కానటువంటి పట్టణమైన హాయితో యుద్ధము చేయుటకు సంకోచించి ఆలస్యము చేయలేదు. వారి యొక్క స్వంత బలముచేత కాకుండ, వారి పూర్వపు విజయము దేవుని నుండి వచ్చినది అన్న విషయమును మరచి హాయి పట్టణమునకు వ్యతిరేకముగా వెళ్లి పోరాటము చేయుటకు నిర్ణయించుకున్నారు. ఇది గొప్ప విపత్తుగా మార్పు చెందినది.

కాబట్టి జనులలో ఇంచుమించు మూడు వేలమంది అక్కడికి వెళ్లిరిగాని వారు హాయివారి యెదుట నిలువలేక పారిపోయిరి. అప్పుడు హాయివారు వారిలో ముప్పది ఆరుగురు మనుష్యులను హతము చేసిరి. మరియు తమ గవినియొద్ద నుండి షెబారీమువరకు వారిని తరిమి మోరాదులో వారిని హతము చేసిరి. కాబట్టి జనుల గుండెలు కరిగి నీరైపోయెను. యెహోషువ 7 : 4,5.

జనుల గుండెలు భయముతో కరిగిపోయెను. ఒక క్షణములో యెరికో విజయము ద్వారా దేవుని యొక్క దయాళుత్వ-మును వారు అనుభవించుచుండిరి,

తరువాయి భాగము 6వ పేజిలో

## ప్రత్యేక వార్తలు

1. 2022-2023వ సంవత్సరమునకు గాను నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క పట్టభద్రుల సభ జూన్ 03వ తేదిన పురాసవాల్కమ్‌లోని బి కె యన్ క్యాంపస్ నందు నిర్వహించబడినది. 23 మంది విద్యార్థులు (అబ్బాయిలు మరియు అమ్మాయిలు) పట్టభద్రులయ్యారు మరియు పరిచర్యకు పంపబడ్డారు.
2. చేపాక్ మరియు వేలచేరి, చెన్నైనందు, నెహెమ్యా బైబిల్ కళాశాలలు జూన్ 05వ తేదినుండి తమిళ్ మరియు హిందీ భాషలలో పనిచేయడము ప్రారంభము చేశాయి.
3. మా సంతోషపురమ్ క్యాంపస్‌నందు, మా నెహెమ్యా బైబిల్ కళాశాల 2023 జూలై 03 నుండి తమిళ్ భాషనందు పనిచేయడము ప్రారంభమయినది.
4. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల జూన్ 12వ తేదినుండి ప్రాథమిక తరగతులకు మరియు జూన్ 14వ తేదినుండి ఉన్నత తరగతులకు తరగతులు ప్రారంభమయ్యాయి. నూతన విధ్యార్థులు పాఠశాలలో ప్రవేశిస్తున్నారు.

సహోదరులారా, మాకొరకు ప్రార్థనచేయుము. (1 థెస్సలోనిక 5 : 25)


# नहेम्याह बाइबल कॉलेज
## रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यम: हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

Diploma in Ministry : One year
Diploma in Theology : Two years
Bachelor of Theology : Three years

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

From 2023 August 19 To September 18

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## స్తుతించుట కొరకు విషయాలు

ఆగష్టు 19. 2023 జూలై 03వ తేదిన సంతోషపురమునందు నెహెమ్యా బైబిల్ కళాశాలను తిరిగి ప్రారంభము చేయుటకు మమ్ములను ఆశీర్వదించాడు.

ఆగష్టు 20. నెహెమ్యా బైబిల్ కళాశాలనందు బ్యాచ్‌లర్ ఇన్ థియాలజీ కోర్సును ప్రారంభము చేయుటకు దేవుడు మమ్ములను ఆశీర్వదించాడు.

ఆగష్టు 21 మా నెహెమ్యా బైబిల్ కళాశాలలకు- చేపాక్, వేలచేరి మరియు సంతోషపురమ్, రెవరెండ్ జాన్ స్టాన్లీ గారిని నూతన ప్రిన్సిపాల్‌గా దేవుడు అనుగ్రహించాడు.

ఆగష్టు 22. 16 భాషలలోని మా ప్రచురణలకు ఇండియా రిజిస్టర్డ్ వార్తపత్రిక పట్ల కేంద్ర ప్రభుత్వ పద్ధతులు మరియు ఈ-ఫైలింగ్ విషయములో ఆయన నడిపించాడు.

ఆగష్టు 23. ఏకమనస్సుతో వారి కార్యములను నెరవేర్చుచున్న సమర్పణ కలిగిన ఉద్యోగులతో దేవుడు మమ్ములను ఆశీర్వదించాడు.

ఆగష్టు 24. సహోదరుడు ఇంద్రజిత్ రాయ్ తనకు ఇటీవల సంభవించిన అనారోగ్యము నుండి తిరిగి చక్కని ఆరోగ్యము పొందుకొనుటకు దేవుడు సహాయమును చేశాడు.

ఆగష్టు 25. మాకు నైతికముగా మరియు ఆర్థికముగా సహకరించు భాగస్వాములతో దేవుడు ఆశీర్వదించాడు.

ఆగష్టు 26. 2023 ఆగష్టు 10వ తేదిన నిర్వహించబడిన మా 55వ వార్షికోత్సవమును ఆశీర్వదించాడు.

ఆగష్టు 27. మా ప్రధాన సంఘములోని యౌవనస్థులకొరకు యౌవనస్థుల సహవాసమును ఆశీర్వదించాడు.

ఆగష్టు 28. మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్‌గారి యొక్క జీవిత చరిత్ర పనులను ఆశీర్వదించాడు.

ఆగష్టు 29. మా నెహెమ్యా బైబిల్ కళాశాల ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబ సభ్యులను దేవుడు ఆశీర్వదించాడు.

ఆగష్టు 30. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉద్యోగులు మరియు విద్యార్థులను దేవుడు ఆశీర్వదించాడు.

ఆగష్టు 31. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను దేవుడు ఆశీర్వదించాడు.

సెప్టెంబర్ 01. ప్రతిధ్వనించుపిలుపు మాస పత్రికకు సహకరించు సమర్పణ కలిగిన ఉపసంపాదకులతో మా పరిచర్యను దేవుడు ఆశీర్వదించాడు.

సెప్టెంబర్ 02. ప్లేట్‌తయారీదారులు, ప్లేట్ గ్రిండర్లు, స్క్రీన్ ప్రింటర్స్ మొదలగువాటినుండి బాహ్య పరమైన సహకారముతో దేవుడు మా ప్రతిధ్వనించు పిలుపును ఆశీర్వదించాడు.

సెప్టెంబర్ 03. మా ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబములను దేవుడు కాపాడుచున్నాడు.

## ప్రార్థించుటకొరకు విషయాలు

సెప్టెంబర్ 04. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి మరియు వారి కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడుట కొరకు ప్రార్థించుము.

సెప్టెంబర్ 05. మా టెక్నికల్ పనివారు అనగా ప్రింటింగ్ ప్రెస్ ఆపరేటర్లు, వాహన డ్రైవర్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు.

సెప్టెంబర్ 06. వారికి వ్యతిరేకముగా దాడుల కారణమున బాధలను అనుభవించుచున్న క్రైస్తవుల పునరావాసములకొరకు ప్రార్థించుము.

సెప్టెంబర్ 07. 2023-2024వ సంవత్సరమునకు గాను మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలకు అర్హత కలిగిన విద్యార్థులు ప్రవేశించునట్లు ప్రార్థించుము.

సెప్టెంబర్ 08. మా నెహెమ్యా బైబిల్ కళాశాల కొరకు అనువాదము చేస్తు మరియు బోధలో పాలుపంపులు పంచుకొనుచున్న వారికొరకు ప్రార్థించుము.

సెప్టెంబర్ 09. క్రైస్తవ ప్రసంగీకులు సువార్తను ఎటువంటి మార్పులు చేయకుండ పరిపూర్ణముగా ప్రకటించునట్లు ప్రార్థించుము.

సెప్టెంబర్ 10. చెరసాలలో పనిచేయుచున్న దేవుని సేవకుల కొరకు ప్రార్థించుము.

సెప్టెంబర్ 11. మా ఆంగ్ల ఉపసంపాదకుడైన డాక్టర్. ఎ. రిచర్డ్ సామ్యేల్ తన అనారోగ్యము నుండి త్వరగా కోలుకొనునట్లు ప్రార్థించుము.

సెప్టెంబర్ 12. మా మరాఠి ఉపసంపాదకుడైన రెవరెండ్. శషి తివారిగారి భార్యయైన శ్రీమతి సువార్త తన అనారోగ్యము నుండి సంపూర్ణముగా కోలుకొనునట్లు ప్రార్థించుము.

సెప్టెంబర్ 13. మద్యపానమునకు బానిసలైన వారు మరియు చెడు చేయువారు మారుమనస్సు పొందునట్లు ప్రార్థించుము.

సెప్టెంబర్ 14. క్రైస్తవ సంస్థలు మరియు సంఘములపై ఆశీర్వాదము మరియు కాపుదల కొరకు ప్రార్థించుము.

సెప్టెంబర్ 15. స్త్రీలకు మరియు పిల్లలకు వ్యతిరేకముగా జరుగుచున్న హింస విషయములో దేవుని కాపుదల కొరకు ప్రార్థించుము.

సెప్టెంబర్ 16. మా సీనియర్ పాస్టర్ గారు వ్రాయుచున్న తన జీవిత చరిత్ర విషయములో దేవుని ఉదాత్తత మరియు నడిపింపు కొరకు ప్రార్థించుము.

సెప్టెంబర్ 17. ప్రతిధ్వనించుపిలుపు విశ్వాసులు మరియు ప్రధాన సంఘమునకు మరియు శాఖ సంఘములకు సంబంధించిన విశ్వాసుల క్షేమము కొరకు ప్రార్థించుము.

సెప్టెంబర్ 18. మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ తన పలురకములైన పరిచర్యల విషయములో నూతన దర్శనములతో నింపబడునట్లు ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము

తరువాత అకస్మాత్తుగా ఒక చిన్న పట్టణము వారిని వెంబడించి పూర్తిగా నాశనము చేసినది, ప్రస్తుతము వారు గొప్ప భయములో కూర్చునియున్నారు. ఏ తప్పు జరిగినదో యెహోషువ గ్రహించలేకపోయాడు, కాబట్టి అతడు దేవునియొద్దకు వెళ్లి మందసము యెదుట సాష్టాంగపడ్డాడు. దేవుని సన్నిధిలో ఉండుటకంటే ఉన్నతమైన స్థలము ఏమియు లేదు. మనము ఇబ్బందులు, యుద్ధములు మరియు బాధలను ఎదుర్కొన్నప్పుడు మరియు వాటిని నియంత్రించలేని పరిస్థితిలో ఉన్నప్పుడు, యేసు పాదముల యొద్దకు వెళ్లి, సాష్టాంగపడుటను నేర్చుకోవాలి. ఏది ఏమైనా ఎక్కువసార్లు ఈ అమూల్యమైన స్థలమును మనము మరచిపోతాము మరియు మన స్నేహితులు, కుటుంబము, పరిచారకులకు ఫోన్ చేయడము అను మొదలగువాటిని చేయుటకు నిర్ణయించుకుంటాము తప్పుగా అర్థము చేసుకోవద్దండి, ఆలాగున చేయడము ఎంతమాత్రము తప్పు కాదు అయితే మొట్ట మొదటిగా మనము యేసు పాదముల యొద్దకు వెళ్లుటకు నేర్చుకోవాలి. ఈ విషయమును మరియ చక్కగా ఎరిగినది! తన కుమార్తె స్వస్థత కొరకు యేసు పాదముల యెదుట పడిన కనాను స్త్రీవలె మనము కూడ ఆయన పాదముల యొద్ద పడవలసిన అవసరత ఉన్నది. యాకోబు దేవుని దూతను పట్టుకొని చెప్పినదేమనగా -నీవు నన్ను ఆశీర్వదించువరకు నేను నిన్ను విడువను. మీరు దీనిని చదువుచుండగా, దేవుని నుండి ఏదైనా ఆశించుచున్నట్లయితే, మొదటగా ఆయన పాదముల యొద్ద సాష్టాంగపడుము! మానవుని పాదముల యొద్ద పడుట కంటే దేవుని పాదముల యొద్ద పడుట శ్రేష్టము. మరియు దేవునితో - ప్రభువా నా జీవితములో మీరు ఏదో ఒకటి చేసేంతవరకు నేను నిన్ను విడువను అని చెప్పుము.

యెహోషువ ప్రభువు మందసము యెదుట పడినప్పుడు, దేవుడు ఏదైనా చేయకమునుపు, ఆయన తన దయను పొందుకొనుటకు అతడు ఏమి చేయాలో యెహోషువాకు తెలియజేశాడు. పజిల్‌లో తప్పిపోయిన ముక్కను కనుగొనుటకు అతనికి సహాయము చేశాడు-వారి ఓటమికి కారణము. ప్రియమైన స్నేహితులారా, మీ జీవితములో ఏదో ఒకటి దేవుడు మార్చాలని ప్రార్థన చేస్తు ఉన్నట్లయితే, మొదట దేవుడిని అడుగుము, ప్రభువా, మీరు నా జీవితములో ఏమి మార్పు రావలని కోరుకొనుచున్నారు, దీనిని మనము మన పరిస్థితులను మార్చమని అడుగుటకు ముందే అడుగవలసినవారమై యున్నాము. యెహోవా యెహోషువాతో ఇట్లనెను లెమ్ము, నీవేల యిక్కడ ముఖము నేల మోపికొందువు? ఇశ్రాయేలీయులు పాపము చేసియున్నారు!..... కాబట్టి ఇశ్రాయేలీయులు తమ శత్రువులయెదుట నిలువలేకపోయారు..... యెహోషువ 7 : 10-12.

ఈ విపత్తును అనుభవించుటకుగల కారణములు యెహోషువాకు ఇచ్చుటలో దేవుడు చాలా ప్రత్యక్షముగా ఉండెను. ఒక వ్యక్తియొక్క అవిధేయత వలన ఇశ్రాయేలీయుందరు ఓటమి పాలు కావలసి వచ్చినదని దేవుడు యెహోషువాకు వివరించాడు. వారు దేవుని యొక్క సూత్రములను పూర్తిగా అనుసరించుటకు విఫలమయ్యారు. ప్రియమైన స్నేహితులారా, దేవుని యొక్క చిత్తము మరియు దయతో మన జీవితములను సరిగా ఉంచుకొనుటకు విధేయత అనేది చాలా ప్రాముఖ్యము. బలి అర్పించుటకంటే మాట వినుట శ్రేష్టము, అయితే పాక్షిక విధేయత కాదు సంపూర్ణ విధేయత చూపాలి. పాక్షిక విధేయత అనునది సంపూర్ణమైన అవిధేయత! మీరు ఏదైనా చేయాలని దేవుడు మిమ్ములను అడిగినట్లయితే, ఆలస్యము చేయువద్దు, అనుమానించవద్దు, ఫలితాలను గురించి ఆలోచించవద్దు, ఊరక దానిని చేయుము!

## ఆకోరు లోయ!

### 1. అవమానము మరియు అపకీర్తికి గుర్తు!

యెరికో విషయమై దేవుని సూచనలు చాలా స్పష్టముగా ఉండెను. ఆయన - శపింపబడిన దానిలో కొంచెమైనను మీరు తీసికొనిన యెడల మీరు శాపగ్రస్తులై ఇశ్రాయేలీయుల పాళెమునకు శాపము తెప్పించి దానికి బాధ కలుగజేయుదురు గనుక శపింపబడిన దానిని మీరు ముట్టకూడదు (యెహోషువ 6 : 18).

అయితే ఆకాను తన దృష్టికి చక్కగా కనిపించిన వాటిలో కొన్ని తీసుకొని వాటిని దాచిపెట్టాడు. శాపగ్రస్తుడైన ఆకాను దేవునియొక్క శక్తిని తక్కువగా అంచనా వేశాడు. దేవుడు నిజముగా ఆకానుతో చాలా కోపముగా ఉండెను! దోపుడు సొమ్ములో ఒక మంచి షీనారు పై వస్త్రమును రెండు వందల తులముల వెండిని ఏబది తులముల యెత్తుగల ఒక బంగారు కమ్మిని నేను చూచి వాటిని ఆశించి తీసికొంటిని, అదిగో నా డేరామధ్య అవి భూమిలో దాచబడియున్నవి, ఆ వెండి దాని క్రింద ఉన్నదని ఉత్తరమిచ్చి తాను చేసినదంతయు ఒప్పుకొనెను. యెహోషువ 7 : 21.

ఆకాను యొక్క ఎంపిక మరియు అతని నిర్ణయము చాలా తీవ్రమైన ఫలితాలను కలిగియుండెను. అది ఆకాను యొక్క భార్య మరియు పిల్లల మీద విస్తారమైన ప్రభావమును చూపెను - వారి తండ్రియొక్క పాపమునకు చివరికి వారు వారి ప్రాణములను ఇవ్వవలసియుండెను. అతని భార్య మరియు పిల్లలు ఇశ్రాయేలీయులందరి యెదుట రాళ్లతో కొట్టబడ్డారు. అది అతనికి మాత్రమే కాదు అతని కుటుంబమంతటికి అవమానమును తీసుకొనివచ్చినది.

మనము రహస్యముగా చేసేది ఏదైన అది చాలా తీవ్రమైన పరిణామాలను బాహ్యపరముగా కలిగియుంటుంది. ఆకాను తాను రహస్యముగా దొంగిలించి రహస్యముగా దాచిపెట్టాను అని అనుకున్నాడు. అయితే దేవుడు దానిని వెలుగులోనికి తీసుకొని వచ్చాడు.


నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: తమిళ్

ATA
NEHEMIAH BIBLE COLLEGE
CHENNAI
Regd. Candidate for Membership ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

ECHO OF HIS CALL
REACHING NATIONS

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Diploma in Ministry : One year
Diploma in Theology : Two years
Bachelor of Theology : Three years

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

ఆకాను మరియు అతని కుటుంబము శిక్షింపబడినది. మనము రహస్యముగా చేసే వాటి విషయములో జాగ్రత్తగా ఉందాము. గూఢమైన ప్రతి యంశమునుగూర్చి దేవుడు విమర్శచేయునప్పుడు ఆయన ప్రతిక్రియను అది మంచిదే గాని చెడ్డదే గాని తీర్పులోనికి తెచ్చును. ప్రసంగి 12 : 14. ఈ విషయమై తలిదండ్రులముగా మన పాపముల విషయమై దేవుని క్షమాపణ అడుగుదాము అప్పుడే మన పిల్లల మనము రహస్యముగా చేసిన తప్పులకు శిక్షింపబడకుండ ఉండగలరు.

మన కార్యము ఒక వ్యక్తితోనే ముగించబడదు. అది ఒకరినుండి మరియొకరికి ప్రభావము చూపునదైయున్నది. నా ఎంపికలు, నా నిర్ణయములు మరియు నా అవిధేయత భవిష్యత్తు తరాలపై తీవ్ర ప్రభావమును చూపేవిగా ఉన్నాయి. ఏదిఏమైనా, కలువరి సిలువను బట్టి దేవునికి స్తుతులు చెల్లింపబద్ధులమైయున్నాము. ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడుదురో, ఆలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు. రోమీయులకు.... 5 : 19.

ఆకాను కథలో అతని కుటుంబము యొక్క దృక్పథము నుండి నేను చూచుచు ఉంటిని. అతని పిల్లలు మరియు భార్య ఈ పరిస్థితి గురించి ఏ విధముగా ఆలోచించి యుంటారు? ఈ పాపములో వారి పాలిపంపుల గురించి ఏదియు చెప్పబడలేదు. కాబట్టి, సందేహము యొక్క ప్రయోజనము కొరకు, వారు దానిని గురించిన అవగాహన కలిగియుండలేదని మనము అనుకుందాము. ఒకరోజు శుభోధయమున, దేశమంతటిచేత మీరు మాత్రమే ఒంటరిగా ప్రత్యేకించడ్డారు. నిందించబడ్డారు, అవమానపరచబడ్డారు మరియు మీరు పాలిభాగస్థులు కాని విషయమై అవమానమునకు గురియయ్యారు, ఇది ఎవరో చేసిన తప్పు కాని మీరు పైన తెలుపబడిన పరిస్థితులకు గురి కావలసి వచ్చినది.

మీరు ఈ పత్రికను చదువుచున్నప్పుడు, ఇతరుల పొరపాట్ల వలన నేను ఈ పరిస్థితిలో ఉన్నానని ఆలోచిస్తు ఉండవచ్చును. దాని కొరకు నేనెందుకు శిక్షింపబడాలి? ఇది ఏ విధముగా న్యాయము? ఎందుకు దేవుడు దీనిని గురించి ఏమియు చేయడము లేదు?

మరొకవైపు, వారు ఏదో ఒకటి తెలిసినవారైయుండవచ్చును-అతడు దాచుచు ఉండుటను వారు చూచి ఉండవచ్చును అయితే దానిని గురించి మౌనముగా ఉండి యుండవచ్చును. నేనెందుకు పట్టించుకోవాలి? అని ఆలోచించుచున్నాను, ఇది మౌనముగా పాలిభాగస్థులు కావడము అని పిలుపబడినది. కొన్ని సమయములలో ప్రభువుకు వ్యతిరేకముగా కొన్ని సంగతులు జరిగినప్పుడు మనము మౌనముగా ఉండకూడదు అని మనము గ్రహించాలి. ఏది న్యాయమో దాని కొరకు మనము నిలువబడుటకు సామర్థ్యతను కలిగియుండాలి.

ఆకాను పాపము వలన దేవుని యెదుట ఇశ్రాయేలీయులు అపరాధులుగా నిలువబడ్డారు. ఒకే ఒక వ్యక్తి మాత్రమే అవిధేయతను చూపించాడు, అయితే ఇశ్రాయేలీయుందరు భాద్యులుగా ఉంచబడ్డారు. ఒక వ్యక్తి చేసిన అపరాధమును బట్టి దేవుడు ఎందుకు ఇశ్రాయేలీయులందరిని శిక్షించాలి? ఇది ఒక వ్యక్తి యొక్క అవిధేయత కారణము మరియు ప్రపంచమంతటిమీద ప్రభావమును చూపినది. అయితే ఒక మనుష్యుని విధేయత వలన (యేసుక్రీస్తు ) మనకు రక్షణ తీసుకొనిరాబడినది! దానిని బట్టి దేవునికి స్తోత్రములు. ఆకాను యొక్క పాపము సమాజమంతటి మీద లోతైన ప్రభావమును కలిగియుండినది!

## 2. దాచబడిన పాపము యొక్క గుర్తు!

ఆకానుయొక్క అవిధేయత అతని పాపమును దాచిపెట్టునట్లు నడిపించినది. అతడు ఏమి చేశాడో ఎవరు ఎరుగరు. అతని దురాశ, లోభత్వము మొదలగునవి అతని జీవితమును మాత్రమే కాదు అతని కుటుంబమంతటిని నాశనము చేశాయి.

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

**నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!**

### 2. వేదాంత దూరవిద్య

**అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!**

**మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.**

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

**మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.**

## పన్ను మినహాయింపు

**పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.**

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)




## అద్భుతముల కొరకు ఆయనయందు విశ్వాసముంచుము!

1971వ సంవత్సరములో అనగా నా పరిచర్య తొలి దినములలో, నేను తపాలా పెట్టె కొరకు తపాలా కార్యాలయములో దరఖాస్తు చేసుకున్నాను మరియు దానిని పొందాను, దాని సంఖ్య 2957. నేను శాశ్వత చిరునామాను కలిగియుండని కారణముచేత ఆ దినములలో నా ఉత్తరములను పొందుకొనుట కొరకు అది నాకు చాలా అవసరమై యుండెను.

నా నెల జీతమునుండి పరిచర్య కార్యక్రమములను నడిపించవలసియుండెను కాబట్టి ఆ దినములలో నేను ఎంతగానో ఆర్థికపరమైన సమస్యలను ఎదుర్కొన్నాను. అనేకసార్లు నేను ఆహారము తినని పరిస్థితులు మరియు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాను. అయితే దేవుడు నాతో ఉండెను మరియు నా పరిచర్య మరియు జీవన అక్కఱలన్నిటికొరకు ఆయనయందు విశ్వాసముంచుటకు సామర్థ్యముగలవాడనైతిని మరియు నేను నా మీద దేవుని హస్తము ఉండుటను చూడగలిగాను.

1976వ సంవత్సరములో ఒక సందర్భమున, ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రిక ముద్రణ కొరకు బిల్లులు చెల్లించలేని స్థితిలో ఉంటిని. నేను అనేకరోజులు ప్రార్థన చేశాను మరియు దేవుని నుండి ఎటువంటి జవాబును పొందుకొనలేదు. తపాలా పెట్టె సౌకర్యమును రద్దు చేసి డిపాజిట్ చేసిన 500 రూపాయలను తిరిగి తీసుకొనుట తప్ప నాకు మరొక ఆధారము లేకుండ ఉండినది.

## మనము దీనదశలోనున్నప్పుడు దేవుడు మనలను జ్ఞాపకము చేసికొనెను ఆయన కృప నిరంతరముండును (కీర్తన 136 : 23).

కాబట్టి నేను తపాలా కార్యాలయమునకు వెళ్లి నా తపాలా పెట్టె సౌకర్యమును రద్దు చేసి చెల్లించిన 500 రూపాయలను తిరిగి ఇవ్వమని తపాలా మాస్టరుగారికి దరఖాస్తు ఫారమును ఇచ్చాను. తపాలా పెట్టెను పొందుకొనడము ఎంత కష్టమో దానిని వివరించి నేను మనస్సు మార్చుకొనునట్లు అతడు ఎంతగానో ప్రయత్నించి నా దరఖాస్తు విషయములో ఆలస్యము చేశాడు. నా నిస్సహాయ స్థితి గురించి నేను ఎంతగానో బాధపడ్డాను. తుదకు, తపాలా మాస్టరుగారు తపాలా పెట్టెను రద్దు చేసి నా డిపాజిట్ డబ్బును తిరిగి చెల్లించాడు.

అయితే నేను తపాలా మాస్టరుగారి గదినుండి తిరిగి వచ్చినప్పుడు, తపాలా కార్యాలయములోని ఉద్యోగులలో ఒకరైన శ్రీ. గోవిందన్ నన్ను కలసి తపాలా పెట్టెను రద్దు చేసుకొనుటకు గల కారణములను అడిగాడు. అతనితో నా ఆర్థిక పరిస్థితిని వివరించాను. అతడు వెంటనే కొంత డబ్బును ఏర్పాటుచేసి తపాలా మాస్టరుగారి దగ్గరకు తిరిగి తీసుకొని వెళ్లి అదే తపాలా పెట్టెను పరిచర్య కొరకు పొందుకోవడానికి సహాయము చేశాడు, ఈ విషయమై అతడు ఎంతగానో ఒత్తిడి చేశాడు. మేము ఇప్పటికి అదే తపాలా పెట్టెను పరిచర్యకు ఉపయోగించుచున్నాము. దేవునికి మహిమ కలుగునుగాక!

నా జీవితములోని ఒడిదుడుకులన్నిటిలో, దేవుడు నమ్మదగినవాడుగా ఉండెను. ఆయన పేదరికము, అనారోగ్యము మరియు ఇతర అక్కఱల సమయములో నాకు సహాయము చేయుటకు తన దూతలను పంపించాడు. ఆయన గొప్ప దేవుడు. అదే దేవుడు ఏ సమయములోనైన ఎవరి జీవితములోనైన ఎటువంటి అద్భుతమునైనా చేయగలడు. ప్రియమైన చదువరి, మీరు కూడ మీ జీవితములో అద్భుతము కొరకు ఆయనయందు విశ్వాసముంచుము.

*******

కీర్తనాకారుడు 139 కీర్తనలో చెప్పినట్లు దేవుడు సమస్తమును ఎరుగును.

యెహోవా, నీవు నన్ను పరిశోధించి తెలిసికొనియున్నావు నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనస్సు గ్రహించు-చున్నావు. నా నడకను నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు, నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసియున్నావు. యెహోవా, మాట నా నాలుకకు రాకమునుపే అది నీకు పూర్తిగా తెలిసియున్నది.

మనము మన పాపమును దాచినప్పుడు, అది తీవ్రమైన ఫలితమును కలిగియున్నది. అది ఎక్కడ దాచబడినదో వెలుగులోనికి తీసుకొనిరా-బడును. ఏలయనగా వారు పోయిన త్రోవలన్నిటి మీద దృష్టి యుంచితిని, ఏదియు నా కన్నులకు మరుగుగా కాలేదు, వారి దోషమును నాకు మరుగైయుండదు. యిర్మీయా 16 : 17.

దాచబడిన మన రహస్యములను దేవుడు ఎరుగును. మనము వాటిని దేవుని యెదుట ఒప్పుకొనవలసినవారమైయున్నాము. ఆయన కృప మనకు చాలును కాబట్టి మనము ఆకాను వలె శిక్షకు గురికాకుండ ఉంటాము. దేవునికి మన హృదయపు కోరికలు తెలుసు. మనము ఏమి చేస్తామో మరియు ఎందుకు చేస్తామో వాటి వెనుక ఉన్న అంతరంగ ఉద్దేశములన్నియు వెలుగులోనికి తీసుకొనిరాబడతాయి- చీకటిలో ఉన్నదంతయు కూడ. ఓటమి అను స్థలమునుండి, అవమానము-నుండి మరియు ఇబ్బంది నుండి దూరముగా ఉండాలంటే, మనము దేవుని యెదుటికి పరిశుద్ధముగా రావాలి. దేవునితో యథార్థముగా ఉండుము, పాత నిబంధన దినములవలె కాకుండ, మనము యేసు రక్తమును కలిగియున్నాము అది మనము అడిగినప్పుడు మాత్రమే మన కొరకు విజ్ఞాపన చేసి మనలను పవిత్రులనుగా చేయును.

ఆకాను యెహోషువతో ఇశ్రాయేలీ-యుల దేవుడైన యెహోవాకు విరోధముగా నేను పాపము చేసినది నిజము. దోపుడు సొమ్ములో ఒక మంచి షీనారు పై వస్త్రమును రెండువందల తులముల వెండిని ఏబది తులముల యెత్తుగల ఒక బంగారు కమ్మిని నేను చూచి వాటిని ఆశించి తీసికొంటిని,

అదిగో నా డేరామధ్య అవి భూమిలో దాచబడి-యున్నవి, ఆ వెండి దాని క్రింద ఉన్నదని ఉత్తరమిచ్చి తాను చేసినదంతయు ఒప్పుకొనెను. అప్పుడు యెహోషువ దూతలను పంపగా వారు ఆ డేరా యొద్దకు పరుగెత్తి చూచిప్పుడు అది డేరాలో దాచబడి యుండెను, ఆ వెండి దాని క్రిందనుండెను. కాబట్టి వారు డేరా మధ్యనుండి వాటిని తీసికొని యెహోషువ యొద్దకును ఇశ్రాయేలీయులయొద్దకును తెచ్చి యెహోవా సన్నిధిని ఉంచిరి. యెహోషువా 7 : 20-23.

దయచేసి మనలను మనము పరీక్షించుకుందాము. మన జీవితములో దాచబడిన పాపములు ఉన్నాయా? మీరు ఏ విధముగా మీ సమయమును గడుపుచున్నారు? ఎవరు చూడనప్పుడు మీరు ఏమి చేయు-చున్నారు? మీ ఫోన్నందు మీరు ఎటువంటి కార్యక్రమములను చూస్తారు? దేవునితో సమయ-మును గడుపుటకు బదులుగా సోషల్ మీడియాతో మీరు ఎక్కువ సమయమును గడుపుచున్నారా? మనము మన సమస్యల గురించి మాట్లాడు-చున్నామా? లేక మనము మన వాగ్దానములను క్లెయిమ్ చేస్తున్నామా? మీరు రహస్య జీవితమును కలిగియున్నారా? దేవునితో హృదయపూర్వకముగా మన స్థితిని గురించి మాట్లాడవలసిన సమయము. తలుపులు వేయ-బడినప్పుడు మనము ఏమి చేస్తాము అన్నది చాలా ప్రాముఖ్యమైనది! దేవుని వాక్యమును ఎక్కువగా చదువుము మరియు ప్రార్థన ఎక్కువగా చేయుము.

## 3. నూతన ప్రారంభములకు మరియు నిరీక్షణ యొక్క గుర్తు!

ఆకోరు లోయ, అవమానము, ఓటమి, ఇబ్బంది, సిగ్గు మరియు మరణము అను మొదలగువాటికి గుర్తుగా ఉండెను అయితే అది నూతన ప్రారంభములకు మరియు నిరీక్షణకు గుర్తుగా మారినది. అది నిరీక్షణ ద్వారముగా మారినది. హోషేయ 2 : 15. ఇది ఏ విధముగా సాధ్యము?

ఆకాను మరియు అతని కుటుంబము మరణము తరువాత, ఇశ్రాయేలుదేశమంతయు మారుమనస్సుతో దేవుడిని వెదకినది. ప్రభువు పాపముతో వ్యవహరించిన తరువాత, ఆయన తన దయను తిరిగి అనుగ్రహించాడు. ఆయన ఇక ఎంతమాత్రము వారితో కోపముగా లేడు. మరల, మనము సిలువచేత ఎంతగానో ఆశీర్వదించబడ్డాము మనము ఎంతమాత్రము శిక్షను భరించవలసిన అవసరము లేదు. మనము మన పాపమును ఒప్పుకొన్నప్పుడు, మనలను క్షమించుటకు ఆయన నమ్మదగినవాడు. అక్కడనుండి దానిని తోడుకొనివచ్చి దానికి ద్రాక్షచెట్లునిత్తును, ఆకోరు (శ్రమగల) లోయను నిరీక్షణద్వారముగా చేసెదను, బాల్యమున ఐగుప్తు దేశములోనుండి అది వచ్చినప్పుడు నా మాట వినినట్లు అది ఇచ్చటనుండి నా మాట వినును హోషేయ 2 : 15. ఇది ఆశీర్వాదపు స్థలముగా మారినది.

మీరు ఈ పత్రికను చదువుచుండగా, మీరు పురోగతికి అసాధ్యమైన దశకు చేరుకున్నా-మని, బయటకు వచ్చుటకు మార్గము లేదని, నిరీక్షణ ఏమిలేదని, మీ చుట్టు ఉన్న ప్రతిది ప్రతికూలముగా ఉన్నదని ఆలోచిస్తు ఉండ వచ్చును మరియు మీరు నిరాశపరచే వర్తమాన-మును విని ఉండవచ్చును, ఇది ముగింపు అనగా ఫుల్ స్టాప్ అని మీరు ఆలోచించి ఉండ-వచ్చును! నా ప్రియమైన సోదర మరియు సోదరీమణులారా, ప్రభువైన యేసుక్రీస్తు అసాధ్యమైన విషయాలు సాధ్యమైనవిగా చేయుటకు ఈ లోకానికి వచ్చాడు. ఆయన కానుపు ఉడిగిపోయిన వారికి జీవమును ఇచ్చాడు, చనిపోయిన వాడు తిరిగి లేపబడ్డాడు, మూయ-బడిన కన్నులు తెరువబడ్డాయి, మార్గము లేని చోట, మార్గములను తెరచాడు. మీరు పూర్ణముగా నిరాశలో ఉన్నారా? నేను మీ కొరకు సువర్తమాన-మును కలిగియున్నాను. మీరు ఎక్కడైతే అవమానమునకు గురి అయ్యారో అదే స్థలములో ప్రభువు మీ తలను పైకి ఎత్తును. ఆయన మీ కొమ్మును లేవనెత్తును మరియు మీ శత్రువుల యెదుట నూనెతో మీ తలను అభిషేకించును. అది సంభవించుటకు, మనము ఏదో ఒకటి చేయవలసి ఉన్నది. మనము దేవునితో యథార్థ-ముగా ఉండాలి, ఆయన సన్నిధిలో ఇష్టముగా లేనివాటిని ఒప్పుకోవాలి, మరియు క్షమాపణను కోరుకోవాలి మరియు సహాయమును పొందుకో-వాలి మరియు వాటిని మరల మరల చేయ-కుండ ఉండాలి.

దేవునితో మన బంధమును తిరిగి పునరుద్ధరించుకొనుట చాలా ప్రాముఖ్యము. ఒకసారి మన సంబంధము దేవునితో సరి చేయబడినట్లయితే, ఆయన మీ ఫుల్ స్టాప్ను కామాగా చేయగలడు, మీ జీవితమును ఎంతో ఆసక్తికరమైనదిగా, మన ప్రభువుచేత వ్రాయ-బడిన గొప్ప పుటలుగా నిరంతరమును కొన-సాగించగలడు.

అదే స్థలము (ఆకోరు లోయ), నెమ్మదిలేని స్థలము మరియు బాధతో కూడి-నటువంటి స్థలము విశ్రాంతితో కూడినటువంటి స్థలముగా మారును ఇది మనము ఎప్పుడైతే ప్రభువును వెదకుదుమో అప్పుడు జరుగును. నన్ను గూర్చి విచారణచేసిన నా ప్రజల నిమిత్తము షారోను గొఱ్ఱెల మేతభూమియగును ఆకోరు లోయ పశువులు పరుండు స్థలముగా ఉండును. యెషయా 65 : 10

- ప్రియమైన సహోదర మరియు సహోదరీ మణులారా, ఆకోరు లోయ నుండి నిరీక్షణ ద్వారమునకు ప్రయాణము ఏమనగా:
- అవమానమునుండి నిరీక్షణకు ప్రయాణము
- విరుగగొట్టబడినదానినుండి నూతనముగా నిర్మించుటకు ప్రయాణము
- నిరాశ, ఓటమి, నిస్పృహ, మరణము నుండి సంతోషకరమైన గమ్యస్థానమునకు ప్రయాణము
- మన సమస్యలను మరియు ఇబ్బందులను పరిష్కరించుకొనుటకు మనము నిర్ణయించు-కొన్నట్లయితే దేవునితో చేతులు కలుపుట ఆయనే మనకు నిరీక్షణను అనుగ్రహించును.
- మన బాధను (ఆకోరు లోయ) నేర్చుకొనుటకు ఒక సందర్భముగా ఉండుటకు మనము నిర్ణయించు-కొన్నట్లయితే.
- శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయుట మనము చూచు-టకు నిర్ణయించుకొన్నట్లయితే, అదే క్రమము.
- మొదటి రెండు అనగా శ్రమ మరియు ఓర్పును కలిగియుండక పోయినట్లయితే మనము నిరీక్షణను కలిగియుండ లేము అను దానిని మనము నేర్చుకోవాలి.
- గత సందర్భములన్నిటిలో ఆయన నన్ను నడిపించాడు మరియు నాతో ఉన్నాడు కాబట్టి ఇప్పుడు నన్ను విడిచి పెట్టు అవకాశమే లేదు.
- జీవితము సరిచేయబడుట అనేది ఎంత మాత్రము ఆహ్లాదకరమైన అనుభవము కాదు, అది కష్టము, బాధ
- మరియు ఇబ్బందిని కలుగజేసేదిగా ఉంటుంది అయితే ముగింపు ఫలితము ఖచ్చితముగా ఆశీర్వాదకరముగా ఉంటుంది.

దేవుని చేతికి నేడు మిమ్ములను మీరు అప్పగించుకొన్నట్లయితే, మీరు అడుగు వాటన్నిటికంటే మరియు ఊహించువాటికంటే ఎక్కువగా చేయును అని నేను ప్రార్థించు-చున్నాను. మీ ఆకోరు లోయ యేసు నామములో నిరీక్షణ ద్వారముగా మారును గాక!

*******

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### 2. Bank : ICICI Bank

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘుస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-    జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA

PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in

Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 7th AUGUST, 2023

If un-delivered please return to:

**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**